

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక


వార్త

సోమవారం 16 అక్టోబర్ 2023 పేజీలు : 04

# జలగల్లా.. వడ్డీ వ్యాపారులు..!

## పేదల అవసరాలను బట్టి బాదుడు

- తాకట్టు పెట్టుకుని.. పంతాలకు దిగుతూ
- చిద్రమవుతున్న రుణ గ్రహీతల కుటుంబాలు
- పట్టించుకోని రెవెన్యూ, పోలీసు అధికారులు



**మడకశిర టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో అడ్డూ అదుపులేని వడ్డీ వ్యాపారస్తులు పేదల నడ్డి విరుస్తున్నారు. ప్రైవేట్ వడ్డీ వాయపారుల చేతికి చిక్కిన పేదలు, సామాన్యులు, ఉద్యోగులు మోపెడు వడ్డీలు చెల్లించలేక విలవిలలాడుతున్నారు. ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తే జలగల్లా పీక్కుతింటున్నారు. నియజకవర్గంలో రొళ్ల మండలంలో అధికార పార్టీకి చెందిన ఒక ప్రజా ప్రతనిధి రైతులకు అప్పు ఇవ్వడం అప్పు కట్టకపోతే వారి ఆస్తులను రిజిస్టర్ చేయించుకోవడం జరుగుతుందన్నదని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజా ప్రతినిధి రైతుల నుంచి దాదాపు 50 ఎకరాల వరకు అప్పుడు ఇచ్చి వారి వద్ద నుంచి ఆసు _లు రాయించుకుననట్లు కూడా సమాచారం. మడకశిర పట్టణంలో పెద్ద ఎత్తున చిన్నా, చితక నుంచి ఓ మోస్తారు వడ్డీ వ్యాపారులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చారు. అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా రూ.3 నుంచి 12ల వకు వడ్డీలాగుతూ పేదలను పీల్చుకు తింటున్నారు. నెల వారీ, డైలీ కలెక్షన్ల పేరుతో నడిపే వడ్డీ వ్యాపారులు అప్పులు తీసుకున్న వారు ఇండ్లు వదిలి పోయేలా పరిస్థితికి తీసుకువస్తున్నారు. కొందరు వ్యాపారులు ఇండ్లను తాకట్టు పెట్టుకుని చివరకు దౌర్జన్యాలకు దిగి స్వాధీనం చేసుకున్న సంఘటనలు అక్కడక్కడ జరుగుతున్నట్లు సమాచారం. డైలీ ఫైనాన్స్ పేదల పాలిట శాపంగా మారింది. చిన్న, చితక వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులు ఏరోజుకారోజు వ్యాపారాలు ముగించుకుని పూటగడుపుకుంటారు. ఇలాంటి వారు ఆరోజు పెట్టుబడి కోసం ఆసాముల వద్దకు వెళితే ఉదయం రూ.900లు ఇచ్చి సాయంత్రం రూ.1000లు వసూలు చేసుకుంటున్నారు. దీంతో రూ.900కు ఒక్కరోజుకు రూ.100లు అదనంగా చెల్లించాల్సి వస్తుంది. అంటే వారి కష్టంతో వచ్చిన ఫలితంతో సగభాగం వడ్డీ వ్యాపారులకే చెల్లించాల్సిన దుస్థితి ఇది కాకుండా కొందరు నెలకోమారు కలెక్షన్ తీసుకోవడం, ఏదైనా అవసరమైతే రూ.9వేలు ఇచ్చి నెలవారీ రోజు కొంత ప్రకారం రూ.10వేలు రాబడుతున్నారు. ఎవరైనా చెల్లింపులు కాస్త ఆలస్యం చేసినా, మళ్లీ వారి వద్దకే అప్పుకు వెళ్లకపోయినా దబాయిస్తున్నట్లు సమాచారం. ఆర్థిక అవసరాలు ఎవరికైనా ఉంటాయి. ఇలాంటి వారిలో ఉద్యోగులు అయితే సక్రమంగా నెల నెలా డబ్బులు వసూలు చేసుకోవచ్చని వడ్డీ వ్యాపారులు వీరికి గాళం వేసి ఎక్కువగా వడ్డీలకు ఇస్తుంటారు. రూ.100కు రూ.3 నుంచి పరిస్థితులు, అవసరాలు, చెల్లింపు గడువును బట్టి రూ.12ల వరకు వడ్డీ వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఉద్యోగులకు అప్పు ఇచ్చే సమయంలో ఏటిఎం కార్డులను, పాస్ పుస్తకాలను వడ్డీ వ్యాపారులు స్వాధీనం చేసుకుంటారు. ఇలా రకరకాల గ్యారెంటీలతో వడ్డీ వ్యాపారులు కోట్లకు పడగలెత్తుతుంటే రుణగ్రహీతలు మాత్రం వడ్డీ భారానికి కోలుకోలేకపోతున్నారు. తాకట్టు పెట్టిన ఇండ్లను వడ్డీ వ్యాపారులు స్వాధీనం చేసుకునే ప్రభుత్వాలకు దిగినట్లు సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగి వడ్డీ వ్యాపారులకు కళ్లెం వేయకపోతే అవసరాల కోసం అప్పుడు చేసేవారి కొంప కొల్లేరు అయి ఊర్లు విడిచి వెళ్లే పరిస్థితి ఉంది. ఫైనాన్స్ వడ్డీ వ్యాపారాలు, కుదువ వ్యాపారాలు చేయాలంటే నిబంధనల ప్రకారం అనుమతులు పొందాలి. రెవెన్యూ శాఖ ద్వారా లైసెన్స్‌లు కలిగి ఉండాలి. ఈ లైసెన్స్ పొందిన వారు నియమ నిబంధనలకు లోబడి వ్యాపారాలు సాగించాలి. అయితే ఇలాంటి అనుమతులు ఏ కొందరికో ఉన్నా పెద్ద ఎత్తున అనుమతులు లేనివారు వడ్డీ వ్యాపారాలు, కుదువ వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇలాంటి వారిపై నిఘా ఉంచి కఠినంగా చర్యలు తీసుకోకపోతే కాల్‌మని లాంటి కేసులు మడకశిర నియోజకవర్గ ప్రాంతాలలో ఉత్పన్నమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరి రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అధిక వడ్డీ వ్యాపారులపై ఏ మేరకు చర్యలు చేపడుతారో వేచి చూడాల్సిందే.



# గార్లదిన్నెలో కుప్పలు తెప్పలు పాసుపుస్తకాలు

- ❖ డైక్లాట్‌కు మించి అదనంగా వేల ఎకరాలు
- ❖ అసైన్‌మెంట్ కాకనే భూముల వివరాల నమోదు
- ❖ కొండలు, గుట్టలకు కూడా మ్యుటేషన్
- ❖ యధేచ్ఛగా బ్యాంకుల్లో రుణాలు
- ❖ గత అధికారులపై కొనసాగుతున్న సిబిసిఐడి విచారణ

***గార్లదిన్నె మండలంలో కుప్పలుతెప్పలుగా పాసుపుస్తకాలను రెవెన్యూ అధికారులు మంజూరు చేస్తున్నారు. డైగ్లాట్‌కు మించి అదనంగా వేల ఎకరాలను సృష్టించారు. వాటికి మ్యూటేషన్ చేసుకుని బ్యాంకుల్లో రుణాలను కూడా తెచ్చుకున్నారు. ఇదంతా ప్రస్తుత రెవెన్యూ అధికారులు కప్పిపుచ్చుతున్నారు. అక్రమార్కులతో చేతులు కలిపి రూ.లక్షల్లో దోచుకుంటున్నారు. ప్రస్తుతం గతంలో పని చేసిన రెవెన్యూ అధికారుల అక్రమాల మీద సిబిసిఐడి విచారణ జరుగుతోంది. ఇదంతా తెలిసినా ఉన్నతాధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.***

**అనంతపురం, అక్టోబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి**

గార్లదిన్నె మండలంలో రెవెన్యూ అధికారులు అస్సైన్‌మెంట్‌కాని భూములకు కూడా పాసువుస్తకాలు మంజూరు చేశారు. డైగ్లాట్‌లో భూములకు సంబంధం లేకుండా వేల ఎకరాలకు భారీగా పాసుపుస్తకాల నమోదు చేశారు. కనపడిన ప్రతి కొండకు, గుట్టలకు మ్యూటేషన్ చేసుకుంటూ పోయారు. ముఖ్యంగా పెనకచెర్ల, కల్లూరు, ఎర్రగుంట్ల, మర్తాడు, కల్లూరు అగ్రహారం తదితర గ్రామ పొలాల్లో డైగ్లాట్‌కు మించి వేల ఎకరాలను నమోదు చేశారు. ఈ భూముల డైగ్లాట్‌ను అడంగల్‌ను సరిపోల్చి భూవిస్తీర్ణం చూస్తే అసలు విషయం తెలుస్తుంది. కానీ ఈ భూవిస్తీర్ణాన్ని నిబంధనలకు విరుద్ధంగా పెంచుకుంటూ పోయారు. రికార్డులనే తారుమారు చేశారు. పెంచిన భూవిస్తీర్ణానికి అక్రమంగా పాసుపుస్తకాలను నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చేశారు. వాటిని అడ్డుపెట్టుకుని చాలా మంది బ్యాంకుల్లో రుణాలు కూడా పొందారు. ప్రతి గ్రామంలోనూ విస్తీర్ణానికి మించిన భూములను సృష్టించి ఇష్టానుసారంగా పాసుపుస్తకాలు మంజూరు చేశారు.

**కార్యాలయంలో బహిరంగ బేరాలు...:**

గార్లదిన్నె తహశీల్దార్ కార్యాలయంలో ఉన్నతాధికారి ఒకరు బహిరంగ బేరాలు చేపడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. తహశీల్దారు, ఆర్ఐ, ఓ విఆర్‌వోలు ముగ్గురు కలిసి మండలంలో భూవ్యవహారంపై చక్రం తిప్పుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా పాసుపుస్తకాలను పొందిన కొంత మందిని కార్యాలయానికి పిలపించడం, డైగ్లాట్‌లో లేకున్నా, అడంగల్‌లో లేకున్నా ఎలా పాసు పుస్తకాలు వచ్చాయని ఆరా తీయడం జరుగుతోంది. తమకు కొంత మొత్తం అందజేస్తే పాసుపుస్తకాలను రద్దు చేయమని చెబుతూ తహశీల్దార్ కార్యాలయంలో బహిరంగ బేరాలు ఆడుతున్నట్టు తెలుస్తోంది. ఎక్కడ తన చేతికి మట్టి అంటకుండా ఆయా అధికారులు లౌక్యంగా వ్యవహారాన్ని లోలోపల చక్కబెడుతున్నారు. డైగ్లాట్ ప్రకారం భూ విస్తీర్ణాన్ని సరిద్దిదాల్సిన ఆ ముగ్గురు అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తూ అందినంత దోచుకుంటున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో అంతా తానై ఓ విఆర్‌వో వ్యవహారం నడిస్తున్నారు. తనకు సంబంధం లేని గ్రామ పొలాల భూ వ్యవహారంలో కూడా తలదూర్చి తహశీల్దార్ తాను చెప్పినట్టు వింటారని, తనకు కొంత మొత్తం అప్పజెబితే ఏ పనైనా చేస్తానని బేరాలు కుదుర్చుకుంటున్నట్టు తెలుస్తోంది. దీంతో తహశీల్దార్ కార్యాలయం అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారింది.

**గత అధికారులపై సిబిసిఐడి అధికారుల విచారణ..?**

గతంలో పని చేసిన ఇద్దరు తహశీల్దార్ల మీద, గత ఆర్డీవో ఏవోల మీద సిబిసిఐడి విచారణ జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. గార్లదిన్నె మండలంలో జరిగిన భూవ్యవహారంపై కొందరు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రహస్యంగా సిబిసిఐడి అధికారులు విచారణ చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఈ విచారణలో వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి. గార్లదిన్నె మండలంలో జరిగిన భూవ్యవహారాలపై మరింత సమగ్రమైన వరుస కథనాలు వార్త దినపత్రికలో రానున్నాయి. వచ్చే కథనాల్లో ఆధారాలతో సహా భూవ్యవహారాలపై వివరించనున్నాం.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

- ఘనంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహా సభ
- హాజరైన మాజీ మంత్రి కాలవ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి.సుబ్బారావు



జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మను సన్మానిస్తున్న ఏపీడబ్ల్యూజే నేతలు



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో**

సమాజం పట్ల బాధ్యతగా ఉండే జర్నలిస్టులకు అండగా ఉంటామనిజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఎస్సార్ గ్రాండ్ హోటల్‌లోఏపియూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన యూనియన్ మహా సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగాజ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఇటీవల మృతి చెందిన జర్నలిస్టులకు సంతాపం ప్రకటించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న గిరిజమ్మ మాట్లాడుతూ.. సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా బడుగు బలహీన వర్గాలకు జర్నలిస్టులు అండగా ఉంటూ వస్తున్నారని చెప్పారు. కరోనా కష్టకాలంలోనూ ప్రాణాలకు తెగించి జర్నలిస్టులు పనిచేశారని కొనియాడారు. జిల్లాలో జర్నలిస్టులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామనిచెప్పారు. ప్రభుత్వం తరపున జర్నలిస్టులకు సహకారం అందిస్తామని చెప్పారు. జర్నలిస్టుల కష్టాన్ని తాము గుర్తించామన్నారు. నిరంతరం శ్రమించే వారిపట్ల సానుకూలంగా ఉన్నామన్నారు. సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ జర్నలిస్టు వృత్తిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తమవంతు అండగా ఉంటామని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం

మిగతా 4లో...

## సంకెళ్లు నిరసనతో జగన్‌కు కనువిప్పు కలగాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో**

పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పిలుపు మేరకు శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజక వర్గ ఇన్‌చార్జ బికె.పార్థసారధి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్, న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. చేతులకు తాడు, రిబ్బను కట్టుకొని నిరసన తెలియజేశారు. పార్థసారధి మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రజలకు మంచి చేయడం ఒక సైకోకు నచ్చలేదు. నిజాయితీపై కక్షగట్టి న్యాయానికి సంకెళ్లు వేశాడు. నువ్వు చేసింది తప్పు అని ఆ సైకోకి తెలిసేలా ప్రజానీకం మొత్తం రోడ్డు మీదకు వచ్చి మద్దతు తెలుపుతున్నారు అంటే అది చంద్రబాబునాయుడుకి ఉన్న ఘనత అని చెప్పారు. ఈ ధర్మ పోరాటానికి మద్దతుగా పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# న్యాయానికి సంకెళ్ల..

- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్ సర్కార్
- అభివృద్ధి చేస్తారంటే.. దాదాగిరి చేస్తున్న జగన్ దాదా



సంకెళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి, తదితరులు

**అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్తబ్యూరో**

తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సందేశాను సారం ఆదివారం గుత్తి పట్టణం గాంధీ సర్కిల్‌లో గుంకల్ నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు పెరుమాల జీవానందరెడ్డి చేతులకు సంకెళ్లు వేసుకుని చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీవానందరెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని పక్కదోవ పట్టిస్తూ తన సొంత ఇంటి దాదాగిరి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ప్రకృతి సంపదను పక్క రాష్ట్రాలకు తరలిస్తూ తరతరాలుగా తరగని సంపదను ఆరు నెలలకు ఒకసారి న్యూజిలాండ్ వెళ్తున్నాను అని స్విస్ బ్యాంకుల్లో పట్టనంత ధనాన్ని కూడబెడుతూ వస్తున్నాడని ఇంతటి దాదాగిరి చేస్తున్న ఈ జగన్ దాదా భారతదేశంలోనే ఇ ఒకెక్కడ ఉండడని పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. తాను చేసిన 45వేల కోట్ల అవినీతి మూసి పెడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబును చిత్రహింసలు పెడుతున్న జగన్ ఏనాటికైనా నీవు కప్పి పెట్టిన అన్యాయం కంపుకొట్టే రోజు దగ్గరలోనే ఉందని ఆ రోజు తప్పకుండా నీకు కూడా జైలు కూడు తప్పదని జగన్‌పై ధ్వజమెత్తారు జీవానందరెడ్డి. ఈ రోజు నీ బలాన్ని చూసుకుని రాజ్యాంగాన్ని కప్పి పెడుతూ, ప్రజాస్వామ్యాన్ని పక్కదారి పట్టిస్తూ సునకానందం పొందుతున్న జగన్ నీ రోజు అంటూ వచ్చిన రోజు ఇదే ప్రజాస్వామ్యం ఇదే రాజ్యాంగం కచ్చితంగా నీకు తగిన బుద్ధి చెప్పి తిరుగుతుందని ఆ రజు కూడా చాలా దగ్గరలో ఉందని అన్నారు. 14 సంవత్సరాలు మచ్చలేని మహా నాయకుడుగా రాష్ట్రాన్ని ఏలిన చంద్రబాబునాయుడును ఈ రోజు నీవు చూపిస్తున్న ఈ తప్పుడు అభియోగాన్ని కచ్చితంగా మోయలేని బరువుగా నీ జీవితంపైన పడుతుంది జగన్.. అంటూ సవాలు విసిరారు జీవానందరెడ్డి. ఈ కార్యక్రమంలో భారీగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తతో నిరసన ర్యాలీకి వచ్చిన జీవానందరెడ్డి తన చేతులకు సంకెళ్లు వేసుకుని చేయని తప్పుకి చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టుపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమాల జీవానందరెడ్డి, పామిడి గుత్తి గుంతకల్ మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి



పట్టాలను పంపిణి చేస్తున్న మంత్రి

**కంబదూరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలను అందించడం జగనన్న ప్రభుత్వం లక్ష్యం అని మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు.

కంబదూరు మండల కేంద్రంలో ఆదివారం ఓబయ్య కాలనీలో నిర్వహించిన జగనన్న ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమంలో ఏపి మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా ఇంటి పట్టాలు పంపిణి చేశారు.అనంతరం లబ్దిదారులు మాట్లాడుతూ ఎలాంటి అవినీతికి తావు లేకుండా జగనన్న ప్రభుత్వంలో బడుగు బగహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్న ఇంటి స్థలాల సమస్యను మంత్రి ఉషాశ్రీ చరణ్ చోరువతో పరిష్కారం అయిందని లబ్దిదారులు మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే

- ఇంత మేలు చేసిన ముఖ్యమంత్రిని మళ్లీ ఆశ్వీదించండి ప్రజలను కోరినఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- గ్రామంలో ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని అడిగితెలుసుకున్న ఎమ్మెల్యే





ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్కను ప్రజలకు అందిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,అక్టోబర్15ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డినేని ఇంత మంచి చేసిన సిఎంను మళ్లీ ఆశ్వీదించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజలను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి పంచాయితీ లో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచ్ గురుప్రసాద్,ఎంపిటిసిలు కెపి,సోమశేఖర్‌రెడ్డి, సునీల్‌దత్తారెడ్డి, స్థానిక,మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి వివరించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తక్కుతుందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశాము కాని ఏ ప్రభుత్వంలోనైనా నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్కో కుటుంబానికి లక్షల రూపాయాలు అకౌంట్‌లో పడ్డాయా అదే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీకంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా మహిళాల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుంది అన్నారు.రాష్ట్ర సంపదను నారా వారి కుటుంబం దోచుకుంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు పంచి పెదుతున్నారన్నారు.ఇంత మేలు చేసే ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడైనా చూశారని ఇలాంటి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో మీ ఆశీస్సులు కావాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు. అడుగడుగునా ఆప్యాయత, ఆత్మీయ పలకరింపులు జగన్ ప్రభుత్వంలో మాకు ఈ మంచి జరిగిందని ప్రజలే చెప్పుకున్న పరిస్థితి ఆకుతోటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో అనేక కుటుంబాలను నేరుగా కలిసి వారితో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి,నాగేశ్వరరెడ్డి,బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, ఎంపిపివరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,జెడ్పటిసిచంద్రకుమార్,,సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి,సావిత్రి శ్రీనివాసులు, కృష్ణయ్య,ఎంపిటిసిలు రాగే పెద్దప్ప,భారతి విజయ భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్,వైకాపానాయకులు సచివాలయ కన్వీనర్ ఆనంద్, పంచాయితీ కార్యదర్శి రమాదేవి, మండల స్థాయి అధికారులు వై.పుల్లయ్య,శ్రీనివాసరెడ్డి,రామ్మూర్తి,నల్లప్ప,అంజినేయులు,సోమశేఖర్,మనోజ్,శశికళ,మురళికృష్ణ,సచివాలయ సిబ్బంది,వలంటర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గమ్మ

**లేపాక్షి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాగేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం దుర్గాదేవి అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గాదేవి, వీరభద్రస్వామికి ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాసులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజా కార ్యక్రమాల్లో ఆలయ ఇఒ నరసింహమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం సంకెళ్లు కార్యక్రమం

**లేపాక్షి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

మండల కేంద్ర మైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ పిలువు మేరకు న్యాయం కోసం సంకెళ్లు కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించార. టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు చేతులకు తాళ్లు కట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం న్యాయానికే సంకెళ్లు వేసిందన్నారు. ఎలాంటి తప్పు చేయకపోయినా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసి చివరికి వైద్య సదుపాయం కూడా కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేయడానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కుట్రను ప్రజలు తిప్పి కొడతారన్నారు. చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యసేవలు అందించాలన్నారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పోరాడి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సిరివారం క్రిష్టప్ప, అంగడి అంజి, చంద్రశేఖర్‌గౌడ్, చాకలి రవి, బుల్లెట్ రవి, డిష్ మంజు, గంగిరెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య ఘనంగా పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి జికె కేటిష్టమూర్తి పుట్టిన రోజు వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యాలు

పట్టణంలోని స్థానిక ఆర్డిటి ఆసుపత్రి వద్ద బెస్తరపల్లి జికె కృష్ణమూర్తి యువ సేన సభ్యులు ఆధ్వర్యంలో జికె కృష్ణ మూర్తి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా కేక్ కట్ చేసి రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆర్థిక అభివృద్ధి చెందేలా చూడాలన్నదే ఆయన సంకల్పమని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ.. ఇవే మా శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జికె యువ సేనా సభ్యులు కొత్తూరు వీరేష్,బాబ్జి,షాపు,కొత్తూరు రమేష్, శివలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (1998-2001) బిఏ డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 25 సంవత్సరాల తరువాత ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఆదివారం డిగ్రీ కళాశాలలో స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా తొలుతగా కళాశాల అధ్యాపకులు చెంగలయ్య, వెంకటేశులు, చంద్రమౌళీ, శ్రీనివాసులు, సురేష్‌లు పూర్వ విద్యార్థులతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి పూజను నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చదువుతో సాధించలేనిది ఏదీ లేదని తల్లిదండ్రి తరువాత గురువే ప్రతి విద్యార్థి భవితకుమూలం అనే పేర్కొన్నారు. 25 సంవత్సరాల తరువాత ఒకేచోట పూర్వవిద్యార్థులు కలవడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. తదనంతరం 1998-2001 నాటి పూర్వ విద్యార్థులు 97 మంది పరిచయ కార్యక్రమంతోపాటు ప్రస్తుతం స్థిర పడిన వృత్తి వివరాలతో తెలియజేస్తూ అధ్యాపకులకు వందనాలు సమర్పించారు. తరువాత కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు ప్రిన్సిపాల్‌కు దుశ్శాలువాలు పూలమాలలతో పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీర్వవచనాలను పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్, తిప్పేస్వామి, రామచంద్ర, చిక్కబొమ్మ, చిత్తయ్య, అనిత, మంజూసాయి, పట్టాభి, శ్రీనివాసులు, రామకృష్ణ, రుద్రానంద సుజాత, విజయభారతి, సక్కుభాయి, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కోసం టిడిపి నాయకులు చర్చిలో ప్రార్థనలు



చర్చిలో ప్రార్థనల చేస్తున్న టిడిపి నాయకులు

**కంబదూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆయురోగ్యాలతో పదికాలాలపాటు క్షేమంగా ఉండాలని కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు ఆదేశాల మేరకు కంబదూరు మండలం టిడిపి నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని సి అండ్ ఐజీ మిషన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలుచేశారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ మాజీచైర్మన్ లింగాసురేంద్ర, డాబానాగరాజు,మల్లారెడ్డి,ప్రసాద్,సంజీవరెడ్డి, చంద్రమౌళి,రాము, ప్రతాప్, హనుమంతరాయుడు,మండల టిడిపికోఆర్డినేటర్ ఎర్రప్ప పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కిట్ల పంపిణి

**కంబదూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త:** మండలంలోని ములకనూరు గ్రామంలో జనసేన పార్టీ కంబదూరు మండలాధ్యక్షుడు వెంకటేశులు ఆధ్వర్యంలో జనసేన ఆదివారం జనసేన పార్టీ సభ్యత్వ కిట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.




కిట్లు పంపిణి చేస్తున్న దృశ్యం ←

# కసాయి కొడుకు నుండి కాపాడండి

**-ఆత్మహత్య మాకు శరణ్యం -మీడియాతో తల్లిదండ్రుల వేడుకోలు**

**హిందూపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



మీడియాతో కన్నీళ్లు పెట్టుకున్న తల్లిదండ్రులు



స్వీయ నిర్బంధం చేసుకున్న నాగరాజు ఇళ్లు

కష్టార్జితంతో కట్టుకున్న ఇంటిని దౌర్జన్యంగా నా నుండి కొడుకు తన పేరుపై ఇంటిని రాయించుకోవడమే కాకుండా ఇప్పుడు బయటకు వెళ్లగొట్టేందుకు చిత్రహింసలకు గురిచేస్తున్నాడని తమకు ఆత్మహత్య శరణ్యమని ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన టీస్టాల్ నాగరాజు, ఆయన సతీమణి పార్వతి తమ ఇంటిలో తామే నిన్నటి నుండి స్వీయ నిర్బంధం చేసుకున్నారు. తమ సమస్య బయట ప్రపంచానికి చెప్పుకోవాలని బావించిన వీరిరువురు మీడియాకు సమాచారం అందించారు. దీంతో ఆదివారం ఉదయం ఇంటికి చేరుకోగా తలుపులు తెరవకుండా కిటికిలో నుండే వారు తమ సమస్యను విలేకరులకు, అక్కడికి వచ్చిన పోలీసులకు వివరించారు. తమ ఏకైక కొడుకు గిరీష్ చేస్తున్న దౌర్జన్యాలపై ఇంతకుముందే పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు వాపోయారు. అలాంటిదేమీ వుండదని మీరు నిర్భయంగా బయటకు వచ్చి మాట్లాడాలని విలేకరులు నచ్చచెప్పిన పిమ్మట కొద్దిసేపటికి వారి కుమార్తె కూడా రావడంతో వెలుపలకు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. నాగరాజు మాట్లాడుతూ తమ కొడుకు అరాచకాలకు దిక్కుతోచని స్థితిలో వున్నామని న్యాయంచేయాలనికోరారు. కన్నకొడుకు అయినప్పటికి మమ్మల్ని బ్లాక్‌మెయిల్‌చేశాడని, కొద్దిరోజులక్రితం కోడలితో ఓవిషయంలో గొడవజరగగా తాను అత్యాచారం చేయడానికి ప్రయత్నించానని తప్పుడు ఆరోపణతో పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు పెట్టించారన్నారు. ఇప్పుడు ఏకంగా ఇంటి నుండి బయటకు వెళ్లగొట్టాలని చూస్తున్నాడని, మేము నిర్మించుకున్న ఇంటిలో మేము బతికి వున్నంతకాలం వుండేలా మాకు రక్ష కల్పించాలని వేడుకున్నారు. అంతేకాకుండా తన కొడుకు పోస్టల్ కార్యాలయంలో పనిచేస్తున్నాడని అతని నుండి తమ జీవనభృతి ఇచ్చేలా న్యాయం చేయాలని కోరారు. అనంతరం నాగరాజు, పార్వతిల ఫిర్యాదు మేరకు గిరీష్, అతని భార్య నాగసింధులపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంటిలో బలవంతంగా ప్రవేశించి దౌర్జన్యానికి దిగడం ఆత్మహత్యకు ప్రేరేపించేలా చేశారన్న అభియోగాలు నమోదు చేసినట్లు తెలిసింది.

# మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక



అసోసియేషన్ సభ్యులు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక చేసినట్లు సత్యసాయి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జెవి అనిల్‌కుమార్ తెలిపారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి మహిళా టోర్నమెంట్‌లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన వారికి అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో శేఖర్, ఆజాద్, వినయ్, కృష్ణ, బైసాని రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థనలు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



శ్రీఆధ్యకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని పాండురంగనగర్‌కు చెందిన శరణ్య, శ్రీరాజ్ దంపతుల కుమార్తె శ్రీఆధ్య మూడు రోజుల క్రితం పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. చిన్నారి శ్రీఆధ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆదివారం సి అండ్ ఐజి మిషన్ చర్చిలో కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు నిర్వహించారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌వరల్డ్ ఉదయ్‌కుమార్, మింటూ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# కేటగిరీల వారిగా వేతనాలు చెల్లించాలి

**హిందూపురం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**




సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరాయుడు

నాన్ పిహెచ్ వర్కర్లకు కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం హిందూపురం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో వినోద్‌కుమార్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయానికి సంకెళ్లు పేరిట కంబదూరులో టిడిపి నిరసన

**కంబదూరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త:**



నిరసన చేస్తున్న దృశ్యం

స్కిల్ డెవలప్‌మెంట్ తదితర ఇరోపణలతో వైసిపి ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేసిన నేపథ్యంలో ఆయన అక్రమ అరెస్టును నిరసిస్తూ కళ్యాణదుర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు న్యాయానికి సంకెళ్లు పేరుతో కంబదూరు మండల కేంద్రంలో ఆదివారం రాత్రి వినూత్న రీతిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు**

**- మండల విస్తృతస్థాయి సమావేశంలో ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి**

**విడపనకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపి తలారి రంగయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వైసిపి మండల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చిన్న చిన్న సమస్యలను పక్కన పెట్టి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత 99 శాతం అమలు చేసి సంక్షేమ పథకాల ద్వారా 87 శాతం ప్రజలకు నేరుగా లబ్ది కలిగించడం జరిగిందన్నారు. స్కిల్ డవలప్‌మెంట్‌లో చంద్రబాబు అరెస్ట్ అయితే దానిని అడ్డుపెట్టుకుని సానుభూతి పొందేందుకు అనేక ఆందోళనల పేరుతో టిడిపి శ్రేణులు డ్రామాలాడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడును అరెస్ట్ చేస్తే ఆ పార్టీ ఎమ్మెల్యేగా వున్న పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజకవర్గంలో ఒక్క ఆందోళనలో పాల్గొనడానికి కూడా ధైర్యం చేయలేకపోయారన్నారు. కేశవ్ నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా వున్నప్పటికి నియోజకవర్గం ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. రానున్న జనవరి నుండి వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లను మూడు వేలకు పెంచుతున్నట్లు జగన్ ఇప్పటికే ప్రకటించారన్నారు. 64లక్షల మందికి ప్రతి నెలా 1600 కోట్ల రూపాయల పెన్షన్ అందచేయడం ద్వారా పార్టీలకు కులాలకు అతీతంగా పాలన సాగుతోందన్నారు. జగన్ పాలనలో సమృద్ధిగా వర్షాలు కురిసి భూగర్భజలాలు పెరిగాయన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతోందన్నారు. ఆరు నెలల పాటు ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 1 నుండి జరిగే జగనే ఈ రాష్ట్రానికి ఎందుకు కవాలని కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని ప్రభుత్వ పథకాలను వివరించాలని కోరారు. జగన్ గెలిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, ఎంపిపి కరణం పుష్పావతి, బీమరెడ్డి, జెడ్‌పిటిసి హనుమంత్, వైస్ ఎంపిపి సునీత, మండల వైసిపి నాయకులు భీమిరెడ్డి, రామాంజినేయులు, గోపాలకృష్ణ, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంఎల్‌సి

**విపడనకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి

మండలంలోని డోనేకల్లు గ్రామంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మినరల్‌వాటర్ ప్లాంట్‌ను ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ సంస్థ సేవా కార్యక్రమాలను అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయపడాలనే ఆలోచనతో పనిచేయాలని సూచించారు. వాటర్‌ప్లాంట్‌ను ఎంఎల్‌సితో పాటు గ్రామసర్పంచు పెట్లో ఎర్రమ్మ, వైసిపి నాయకులు సురేష్, రాంబాబు కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. గ్రామంలో సిసి రోడ్డు దాదాపు 70 లక్షల రూపాయల వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రమణారెడ్డి, భూమావిజయ్, వైసిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# నేడు ధర్మవరం రానున్న ఇన్వెస్ట్ ఇండియా సంస్థ ప్రతినిధి హరిప్రీత్ సింగ్

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:**

దేశ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ధర్మవరం పట్టు చీరలను ఒక జిల్లా... ఒక ఉత్పత్తి పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం అందించే అవార్డుకు గాను మొదటి దశ ఎంపికలో భాగంగా సోమవారం ఇన్వెస్ట్ ఇండియా సంస్థ ప్రతినిధి హరిప్రీత్ సింగ్ ధర్మవరం వస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి పరిశ్రమ శాఖ ఎడి రమేష్‌బాబు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా పౌరసమాచారశాఖ ద్వారా ఒక ప్రకటన విడుదల చేస్తూ హరిప్రీత్ సింగ్ ఉదయం 11:00 గంటలకు ధర్మవరంచేరుకుంటారని, క్లస్టర్ సభ్యులు, చేనేత కార్మికులతో సమీక్షా సమావేశం నిర్వహించి చేనేత పట్టుచీరల ఉత్పత్తి కేంద్రాలను , డైయింగ్ యూనిట్లను పరిశీలించడం జరుగుతుందన్నారు. మద్యాహ్నం ధర్మవరం, సోమందేపల్లి వీవర్స్ కాలనీలను సందర్శిస్తారన్నారు.


# ప్రమాదవ శాత్తు మిద్దెపై నుండి జారిపడి వ్యక్తి మృతి

**బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



మతి చెందిన వెంకటేష్

మండల పరిదిలోని జానకంపల్లి గ్రామంలో ఓ పాత మిద్దెను కూల్చి నూతన బవనం నిర్మించాలన్న తలంపుతో మిద్దె గొడలు కూలుస్తుండగా ప్రమాదవ శాత్తుపైకప్పుపై నుండి క్రిందకు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం జాకంపల్లి దిన కూలి వెంకటేష్ (57) తన అన్న పాత మిద్దెను కూలుస్తుండగా ఇంటి పైకప్పు నుండి జారి పడి ఒక్కసారిగా జారి పడి తీవ్ర గాయాలపాలై మరణించాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు కలరు. కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బుక్కపట్నం పోలీసులు తెలియజేశారు.



వెంకటేష్ కుటుంబ సభ్యలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె

**పరామర్శించిన మాజీ మంత్రిపల్లె :** వెంకటేష్ మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెంటనే వారి ఇంటిని సందర్శించి వెంకటేస్ భౌతిక కాయానికి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.కొంత మేర ఆర్థిక సాయం అందించి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే అదే గ్రామంలో ఇటీవల ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడ్డ గంగాద్రి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతనిని పరామర్శించారు. ఆర్తిక సాయం అందించి అన్ని విధాల అండగా ఉంటామని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మరికొంత మందిని పల్లె పరామర్శించడం జరిగింది.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

**కొత్తచెరువు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



వరుడిని ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

మండలంలోని పలు కార్యక్రమాల్లో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ధర్మవరం రహదారిలోని ఓ ఫంక్షన్ హాలు నందు జరిగిన హాఫీజ్‌ఖాన్ కుమార్తె, అస్లం బాషా రెండవ కుమారుడు ఇంతి యాజ్‌ల వివాహా నికి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. అలాగే అప్పాలోళ్ళపల్లిలో తెదేపా సీనియర్ నాయకులు నరసింహులు కుమార్తె సీమంతం కార్యక్రమానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు. కొత్తచెరువు పట్టణంలో నివశిస్తున్న పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షుడు వై.వి.మురళీ కుమార్తె వై.వి.వైనిక చౌదరి మొదటి పుట్టిన రోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే బిసి కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సంకెళ్ళతో నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

**సంకెళ్లతో తెదేపా నాయకుల నిరసన :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని నాలుగురోడ్ల కూడలి నందు సంకెళ్ళు వేసుకొని తెదేపా నాయకులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం దౌర్జన్యానికి, నియంత పాలనను వ్యక్తపరుస్తున్నదన్నారు. చంద్రబాబు ఆరోగ్యం ఏమాత్రం క్షీణించిన ఈ ప్రభుత్వం తీరును ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సైకో పాలన పోవాలి సైకిలి రావాలి.. అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కొత్తచెరువు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

మండల కేంద్ర మైన కొత్తచెరువులోని ధర్మవరం రహదారిలో గల ఓ ఫంక్షన్ హాలు నందు జరిగిన శుభకార్యానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కొత్తచెరువుకు చెందిన హఫీజ్ ఖాన్ కుమార్తె, అస్లాం రెండవ కుమారుడు ఇంతియాజ్‌ల వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తకోట



వధువరులను ఆశీర్వదిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

**కొత్తచెరువు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

మండల కేంద్ర మైన కొత్తచెరువులోని ధర్మవరం రహదారిలో గల శ్రీనివాస ఫంక్షన్ హాలు నందు ఆదివారం జరిగిన హఫీజ్ ఖాన్ కుమార్తె, అస్లం రెండవ కుమారుడు ఇంతియాజ్‌ల వివాహానికి వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర సిఇసిసభ్యులు కొత్తకోటసోమశేఖర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఆయవెంట వైసిపినాయకులు పాల్గొన్నారు.

# సాయితేజ కళాశాల విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**పుట్టపర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం దృశ్యం

పుట్టపర్తి పరిధిలో ఉన్న సాయితేజ జూనియర్ కళాశాల నందు 2010-12 బ్యాచ్‌కు చెందిన ఇంటర్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మెడికల్ ల్యాబ్‌టెక్నీషియన్, ఎంపిహెచ్‌డబ్ల్యూ, కంప్యూటర్ సైన్స్, సిఇసి గ్రూపులకు చెందిన విద్యార్థులు తమ గురువులైన అధ్యాపకులు ఆంగ్లం ఆదినారాయణ రెడ్డి, ఎంఎల్‌టి కేశవ, జిఎఫ్‌సి రాజ్‌కుమార్, తెలుగు బాబుచౌదరి, ఎకనామిక్స్ ప్రభాకర్, కంప్యూటర్‌సైన్స్ సంజయ్‌కుమార్‌లకు పుష్పగుచ్చాలు అందించి మెమొంటోలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుశిష్యుల మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకుంటూ తమ ఉన్నతికి పాటుపడిన గురువులకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా తమ మిత్రబృందంలోని ఎవరికి, ఎలాంటి ఆపద వచ్చినా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. పూర్వ విద్యార్థులైన ఓం ప్రకాష్,చిరంజీవి, ఉష తదితర విద్యార్థులు ఈ అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు దృశ్యం

**బుక్కపట్నంరూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గోరంట్లపల్లి నందు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారిని ఎర్రగుడి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేసి మొదటి రోజు వేడులకను ఘనంగా నిర్వహించారు. దసర పర్వదినం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

# న్యాయానికి, అభివృద్ధికి సంకెళ్లు.. వేసిన సైకో ప్రభుత్వం ఇది

**- చంద్రబాబు అరెస్టు కావడంపై ప్రతి ఒక్కరూ స్పందిస్తున్నారు**

**- కానీ ఈ కసాయి ప్రభుత్వానికి.. కక్ష సాధింపులే ముఖ్యమయ్యాఇయ**

**- మోకాళ్లపై కూర్చుని న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు**



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యాలు



**రామగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

ప్రజల్లో జనాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబుని అరెస్టు చేసి ఈ ప్రభుత్వం సంబరపడుతోందని, కానీ ప్రస్తుతం ఈ సైకో ప్రభుత్వం సంకెళ్లు వేసింది. చంద్రబాబుకు కాదని న్యాయానికి, అభివృద్ధికి అని మాజీ మంత్రిత పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం గంగంపల్లి తాండాలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలోభాగంగా మోకాళ్లపై కూర్చుని చేతులకు నల్ల రిబ్బన్ సంకెళ్లతో నిరసన తెలియజేయడంతో పాటు, బాబు కోసం మేము సైతం అంటూ రచ్చబండ కార్యక్రమంనిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసే కార్యక్రమాన్నినిర్వహించారు. అక్కడ గ్రామస్తులు కార్యకర్తలతో కలిసి రాత్రి 7 గంటల నుంచి 7:05 గంటలకు చేతులకు నల్లరిబ్బన్లు కట్టుకొని మోకాళ్లపై కూర్చుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్తులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రాన్ని దేశంలోనే ఒక గుర్తింపు వచ్చేలా చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పగలనక, రాత్రనక కష్టపడిన ఒక అభివృద్ధి ప్రధాతను స్వార్థపూరితంగా కక్ష సాధింపులతో అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి అవినీతి జరగలేదని స్వయానా ప్రభుత్వంలో పని చేసిన అధికారులు సంబంధిత కంపెనీల వారు కూడా చెబుతున్న వినకుండా జైలులో ఉంచారన్నారు. చంద్రబాబుకు కోర్టులో కూడా వ్యతిరేకంగా పరిణామాలు మారే విధంగా సిఐడి అధికారుల ద్వారా ఒత్తిళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 73 ఏళ్ల వయసులో ఆయన్ని అక్రమంగా జైలులో ఉంచి సీఎం జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఇప్పటికే ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందని పరిటాల సునీత అన్నారు. ఇలాంటి సమయంలో ఆయనను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించాలంటే దానిని కూడా ఒప్పుకోకుండా కక్ష సాధింపులు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు అరెస్టు అక్రమమని అంతా చెబుతున్నా.. ఈ కసాయి ప్రభుత్వం మాత్రం ఆయనను వేధింపులకు గురి చేస్తుందని సునీత అన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వారికి ఓటు ద్వారానే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



పాంప్లెట్లను పంచిపెడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# వైకాపా అడ్రస్ గల్లంతు ఖాయం

**- చంద్రబాబుపై కక్షసాధింపుని ప్రజలు గుర్తించారు - వచ్చే ఎన్నికల్లో వైసీపీకీ చుక్కలే**

**- న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె**



న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో పాల్గొన్నమాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**నల్లమాడ అక్టోబర్ 15 ప్రభాతవార్త,**

2024లో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ అడ్రస్ గల్లంతు అవుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ ఆదివారం నల్లమాడలో బస్టాండ్ కూడలీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబుకు తోడుగా న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. 36రోజుల పాటు ఎన్ని ఇబ్బందులు వచ్చినా సరే దృఢమైన విశ్వాసంతోనే ఉన్నారని తెలిపారు. అవినీతి పరులు రాజ్యం ఏలితే నీతిపరులు జైలు పాలు అవుతారన్న నానుడిని ఆయన గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్న విషయం ప్రజలందరికి తెలుసునని ఇటువంటి ప్రయత్నాల్లో ప్రజల వద్ద ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు చులకనగా మారారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు చుక్కలు చూపించేందుకు అంత సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును రాష్ట్రంలో కాక దేశ, విదేశాల్లో కూడ ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో ఐటీ, ఇతర ఉద్యోగులు, ప్రజలు రోడ్లపైకి వచ్చి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు ముఖ్యమంత్రి జగనమోహన్‌రెడ్డి వ్యవస్థలన్నింటిని తన గుప్పట్లో పెట్టుకొని ఒక నియంతలా పాలన చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలేశంకర, పులగంపల్లి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, సలాంఖాన్, మైలే రామచంద్ర, పొరకల ప్రకాష్, బుట్టినాగభూషణంనాయుడు, బాబావలి, అన్నం లక్ష్మినారాయణ, ప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చిట్టిబాల రాజారెడ్డి, మంజునాథరెడ్డి, అబ్బాస్, మాజీ డీలర్ మైలేశంకర, నరసింహారెడ్డి, అశ్వక్‌ఖాన్, సూర్యనారాయణ, మహిళా నాయకులు మానస, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందాలి

**- ప్రజల నమ్మకం భరోసా జగనన్నే - పూలకుంటపల్లి గడపగడపలో ఎమ్మెల్యే దుద్దుకుంట**



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందాలని ఆదివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పూలకుంటపల్లి, తురమర్లపల్లి, కరిమిరెడ్డిపల్లి, మద్దెమ్మగుడిపల్లి, లోకోజుపల్లి గ్రామాల్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నమ్మకం భరోసా జగనన్నేనని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరంచి వారికి బుక్‌లెట్ అందించారు. ఈ సందర్భంగా కొందరు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడంతో వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. రాబోవు ఎన్నికల్లో మళ్లీ జగనన్నకే ఓటు వేయాలని రెండవసారి ముఖ్యమంత్రిగా చూడాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఒ మునెప్ప, ట్రాన్స్‌కో ఎఇ చంద్రనాయక్, ఎంఇఒలు జిలాన్‌బాష, సంపూర్ణ, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, రాష్ట్ర వడ్డెర్ల కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, రాష్ట్ర బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, బొట్టుస్వామి, అనిల్‌గుప్తా, సర్పంచులు ప్రకాష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రంగారెడ్డి, ఆదినారాయణ, సరస్వతి, శంకర్, ఎంపిటిసిలు సూర్యనారాయణరెడ్డి, పెద్దప్పయ్య, శ్రీరాములు, నారాయణ, లక్ష్మీపతి, సచివాలయం కన్వీనర్లు దాదిరెడ్డి హరినాథ్‌రెడ్డి, మండల బూత్ కన్వీనర్ దాదిరెడ్డి నరసింహారెడ్డి, దొడ్డప్ప, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, రాఘవరెడ్డి జనార్ధనరెడ్డి, మల్లిరెడ్డి, డీలర్లు రాజారెడ్డి, ఉత్తప్ప, నాగరాజు, ఆది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐ బలరాం బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి



నివాళులు అర్పిస్తున్న మంత్రి

**శెట్టూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

శెట్టూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి సతీమణి అమరాపురం వన్నూరమ్మ, ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు నేడు శెట్టూరు మ ండల కేంద్రంలోని వారి స్వగృహంకు చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వన్నూరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి ఉషాశ్రీచరణ్,. ఈకార్యక్రమంలో మండల జడ్పిటిసి కె.మంజునాథ్, మండల కన్వీనర్‌పై శివంయాదవ్, కళ్యాణదుర్గం ఆమర్కెట్‌యార్డు చైర్మన్ రామకృష్ణ, నాయకులు, మిద్ది సుధాకర్, టైలర్ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దీపికా

**హిందూపురం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

హిందూపురం రూరల్ కిరికెర నుండి నక్కలపల్లికి వెళ్లే దారిలో వున్న పెన్నానది వంతెన నిర్మాణానికి ఆదివారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ వంతెన నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే బాలకృష్ణకు స్థానిక ప్రజలు ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. సమస్య మా దృష్టికి వచ్చిన వెంటనే సిఎం దృష్టికి తీసుకెళ్లి దాదాపు కోటి 20 లక్షల రూపాయలతో వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, స్థానిక సర్పంచు భాగ్యమ్మమూర్తి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# నృత్యంతో ఆకట్టుకున్న చిన్నారి ఆద్యలక్ష్మి

**అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్తబ్యూరో**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం సాయంత్రం నగరంలోని శారద మఠంలో అరవింద నృత్య మండలి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతపురం వాస్తవ్యులు విశ్వనాథ్, ధరణి మనవరాలు, నాట్య గురువైన సూర్యప్రసాద్ శిక్షణలో చిన్నారి ఆద్య లక్ష్మి మూడు సంవత్సరాలలోనే నృత్య ప్రదర్శనతో జనులందరినీ ఆకట్టుకుంది.


నృత్యం చేస్తున్న ఆద్యలక్ష్మి

# విశేష అలంకరణలో శ్రీవాసవాంబ...



**గుంతకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

దసరా పండువను పురస్కరించుకుని ఆదివారం శ్రీ దేవీనవరాత్రి మహోత్సవములలో భాగంగా గుంతకల్లు పట్టణంలోని వివిధ దేవస్థానాలలో ఆయా అర్చకుల బృందం ఆయా ఆలయాల అమ్మవార్లను విశేష అలంకరణ గావింపుతో హిందూ సాంప్రదాయ పద్ధతిన శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజల నిర్వహణలతో శ్రీవార్ల దర్శనభాగ్యం భక్తులకు నేత్రానందకరంగా కల్పించారు. ఈక్రమంలోనే వివిద ఆలయాలలను విశేష విధ్యుధీకరణతో పాటు వివిద పుష్పములతో ప్రత్యేక అలంకరణలకు ఆయా కార్యనిర్వాహన



సభ్యుల బృందాలు శ్రీకారం చుట్టగా ఆయా దేవాలయాలకు విరివిగా భక్తాదులు పాల్గొని అమ్మవార్ల దర్శనభాగ్యంకై సందడిగా పోటెత్తారు. ఇదిలా ఉండగా పట్టణంలోని ప్రసిద్ధ దేవాలయాలలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీదేవి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం బృందం పర్యవేక్షణలో ఆలయంలో కేసరికుమార్‌శర్మ బృందంతో పాటు ఆలయ అర్చక బృందం సాయికుమార్‌శర్మ, వేంకటేశ్వరశాస్త్రిల నేతృత్వంలో విశేష పూజలను నిర్వహించారు. ఆదివారం నవరాత్రి మహోత్సవాలలో భాగంగా వారు మొదటిరోజు ఆలయంలో ఉదయం 7:30గంటల నుండి గోపూజ, గణపతిపూజ, గంగపూజ (బిందెసేవ), పుణ్యహావాచనము, నాంధి దేవతాహ్వానము, పంచగవ్యమేళనాప్రాసనములు, ఆచార్య రుత్విగ్ వరుణం, నవదుర్గ కలశస్థాపన, జపపారాయణములు, శ్రీచక్ర నవావరణ తదితర పూజా కార్యక్రమాలను వైదిక సాంప్రదాయ పద్ధతిన నిర్వహించారు. శ్రీదేవీశరన్నవ రాత్ర మహోత్సవాలలో భాగంగా విశేష అలంకరణలో మూలవరులు శ్రీవాసవాంబ దర్శనంతో పాటు తదుపరి ప్రత్యేక వేధిక ఏర్పాటుతో సాయంత్రం శ్రీ బాలత్రిపురసుందరీదేవి అలంకరణ గావింపుతో విశేష పూజలతో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈక్రమంలో ఆలయంలో షోడశోపచారాలు, అంకురార్పణ, కుంకుమార్చన, సుందరకాండ, దేవీ భాగవతం పారాయణము, వేదస్వస్తి తదితర పూజాకార్యక్రమాల అనంతరం మహామంగహారతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి భక్తాదులకు తీర్థప్రసాదను వితరణగా అందచేశారు. తదుపరి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 6:30గంటల నుండి గుంతకల్లు శ్రీ నటరాజ నృత్య నిలయం పట్టణ వాస్తవ్యులు పి.నాగేశ్వరరావు శిష్యబృందం వారిచే ప్రత్యేకతగా నాట్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించగా భక్తులు సదరు కార్యక్రమాలను తిలకిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తాదుల పట్ల హితవుగా దేవస్థానంకు శ్రీవాసవాంబ దర్శనంలో భక్తాదులు హిందూ సాంప్రదాయ దుస్తుల అలంకరణలతో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికులుగా పని చేయాలి..!

**- ప్రజలకిచ్చిన 99శాతం హామీలను నెరవేర్చడం చారిత్రాత్మకం**

**- ప్రజల్లో సానుభూతిని పొందడం కోసం టీడీపీ పాకులాడుతోంది**

**- ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో వజ్రకరూరు మండల కేంద్రంలో ఆదివారం ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖరరెడ్డి అధ్యక్షతన జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలు, అభిప్రాయభేదాలు పక్కనబెట్టి జగన్మోహన్‌రెడ్డిను మరొకమారు ముఖ్యమంత్రిని చేసుకోవడానికి కృషి చేయాలన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను 99శాతం నెరవేర్చడం, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు పారదర్శకంగా, నేరుగా లబ్ధి చేకూర్చడం చారిత్రాత్మకమన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని సీయం జగన్ గొప్ప పరిపాలన సంస్కరణలు అమలు చేస్తూ విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతలిస్తు మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆసరా కింద ఇప్పటికే 19,500 కోట్లు మహిళల ఖాతాల్లో వేయడం జరిగిందని మరో 6,500 కోట్లు జమ చేయనుందన్నారు. డబీటీ, నాన్ డీబీటీ ద్వారా నాలుగన్నర లక్షల 20వేల కోట్ల రూపాయలు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. 32 లక్షల మంది సొంతింటి కలను సాకారం చేయడం జరుగుతోందని, వచ్చే ఏడాది జనవరి నుండి పింఛన్ 3వేల రూపాయలకు పెంచడం జరుగుతోందని వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్టు అయితే దానిన అడ్డుపెట్టుకొని ప్రజల్లో సానుభూతి పొందాలని టీడీపీ డ్రామాలు చేస్తోందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అరెస్టుపై ఆ పార్టీ ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఒక్క ఆందోళన కార్యక్రమంలో కూడా పాల్గొనలేదని విమర్శించారు. నాలుగున్నరేళ్లలో ఆయన ప్రజలకు ఏరోజూ అందుబాటులో లేరన్నారు. నవంబర్ 1నుంచి జరిగే జగనే రాష్ట్రానికి మళ్లీ ఎందుకు సీయం కావాలనే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమావత్ దేవీబాయి, వైస్ ఎంపీపీలు సుశీలరాణి, సుంకమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, పీఏసీఎస్ ఛైర్మెన్ సుధీర్‌రెడ్డి, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమాపతి, సర్పంచ్ మోనలిసా, సీనియర్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, వశికేరి రమేష్, ధర్మపురి హనుమంతరెడ్డి, వెంకటరెడ్డి, శశికాంత్‌రెడ్డి, రాకెట్ల బాబు, వైద్యనాధ్‌రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వైవిఆర్‌ను కలిసిన దేవస్థానం ఇ.ఓ. పి.గురుప్రసాద్

**గుంతకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానం కార్యాలయం నూతన ఇఓ (డి.సి) పి.గురుప్రసాద్ ఆదివారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిను గుంతకల్లు పట్టణంలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు గౌరవ రూపకంగా శ్రీవారి ప్రసాదంను అందించి ముచ్చటిస్తూ దేవస్థానంలో తన విధుల పట్ల స్నేహపూర్వకంగా సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికు శ్రీవారి ప్రసాదంను అందచేస్తున్న శ్రీ నెట్టికంటి దేవస్థానం ఇఓ గురుప్రసాద్.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం



ఎపియుడబ్ల్యూజె జిల్లా నూతన కమిటీ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

**మొదటిపేజి తరువాయి..**

ప్రభుత్వం పాటు పడుతోందన్నారు. జర్నలిస్టుల కష్టాలపై సమాజంలో ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి తన కూతురు పాటను పాడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



సభకి హాజరైన జర్నలిస్టులు

### జర్నలిస్టుల సమస్యలునిత్యకృత్యం అయ్యాయి

### - జర్నలిస్టులను ప్రభుత్వాలు శత్రువుల్లా చూడకూడదు : మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రస్తుతం సమాజంలో జర్నలిస్టులను ప్రభుత్వాలు శత్రువుల్లాగా చూడరాదని, విమర్శనాత్మక వార్తలపై సానుకూల దృక్పథంతో స్పందించాలని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సూచించారు. ఏపియూడబూల్యజె జిల్లా మహా సభలో పాల్గొన్న శ్రీనివాసులు మాట్లాడుతూ.. తెలుగుదేశం హయాంలో జర్నలిస్టుల కోసం ఎన్నో పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. అప్పటోల అమల్లో ఉన్న అనంతరం ప్రభుత్వం కొనసాగించలేదు అన్నారు. తెలుగుదేశ ంపార్టీ హయాంలో జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాలను కేటాయించి ఇల్లు మంజూరు చేయించామన్నారు. వాటిని ప్రస్తుత ప్రభుత్వ ంపూర్తి చేయలేక పోయిందని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులుగా ఉండే ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఆకాంక్ష తమకు ఉందన్నారు. భవిష్యత్తులో టిడిపి అధికారంలోకి వస్తే కచ్చితంగా ఇళ్ల నిర్మాణ ప్రక్రియను చేపడుతామన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని విమర్శించారు.

### జర్నలిస్టుల కోసం పోరాడే ఏకైక సంఘం ఏపియూడబ్ల్యూజే మాత్రమే : రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు

గతంలోనూ, ఇప్పుడూ పాలకులు ఎవరన్నా పాత్రికేయుల సమస్యలపై గళం విప్పివాటి పరిష్కారానికి కృషి చేసిన సంఘం ఏపియూడబ్ల్యూజే అన్నారు. అక్రిడిటేషన్ల విషయంలో జరిగిన అన్యాయాని , హెల్త్ ఇన్సురెన్స్ స్కీమ్ అమలుకోసం, ఇళ్ల స్థలాల విషంలోనూ పలు దఫాలుగా అప్పటి, ఇప్పటి సీఎం మంత్రుల వద్ద జరిగిన సంభాషణల గురించి సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపి ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ, ఐజేయూ సభ్యులు గుత్తా ప్రభాకర్‌నాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.జయరాములు, ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు డానియల్, ఏపియూడబ్ల్యూజే జిల్లా గౌరవాధ్యక్షులు భోగేశ్వర్‌రెడ్డి, జిల్లాకార్యదర్శి ఆయుఫ్ బాషా, ఏపి ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ రసూల్, సీనియర్ జర్నలిస్టులు మార్కాండేయులు, కెపి కుమార్ ట్రెజరర్ చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

### ఏపి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నూతన కమిటీ ఎంపిక :

అనంతపురం జిల్లా ఏపి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోషియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎస్ఎండి రసూల్ జిల్లా అధ్యక్షుడిగా వి.జగదీష్ ఆచారి కార్యదర్శిగా యోగానంద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపిడబ్ల్యూజే జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ఏపి ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు శివ ఏచూరి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరం నూతన ఏపియూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించి అనంతరం సన్మానించారు.